# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
శనివారం డిసెంబర్ 9 2023 పేజీలు : 8








# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధితులకుభరోసా

తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్)

- దిగులు వద్దు..రైతాంగాన్ని ఆదుకుంటాం
- తుపాను బాధితులందరినీ ఆదుకుంటాం
- పంట నష్ట బాధిత రైతులకు సీఎం జగన్ భరోసా
- తిరుపతి జిల్లా పర్యటనలో సీఎం జగన్
- స్వర్ణముఖిపై పడిన గండి పరిశీలన
- బ్రిడ్జి నిర్మాణానికి 30కోట్లు కేటాయింపు
- నాలుగు రోజుల్లో బాధితులకు పరిహారం
- వరదల్లో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ చేపట్టిన రిస్క్యు ఆపరేషన్ ను ల్యాప్ టాప్ లో మూడున్నర నిమిషం వీడియో ను చుసిన సీఎం
- మిగ్ జామ్ తుపాను కారణంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా నష్ట పరిహారం వివరాలు సీఎం కు వివరించిన ఆర్డీవో కిరణ్ కుమార్
- ఆర్డీవో చేసిన రిస్క్యు ఆపరేషన్ వీడయో ను చుసిన సీఎం జగన్
- శభాష్ కిరణ్ అంటూ అభినందనలు
- మిగ్ జామ్ తుపాను లో ప్రాణాలు తెగించి సేవ చేసిన అధికారులకు అభినందనలు : సీఎం జగన్మోహన్








వివరాలు 2 లో


*జగనన్నా..!*

*చేతికొచ్చిన పంట కొట్టుకుపో యింది. నోటికాడ కూడు తీసేసినట్టయ్యింది. రొయ్యల సాగు ఎందుకూ పనికిరాకుండా పోయింది. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిగులు పట్టుకుంది. ఎక్కడి నుంచి వచ్చిందో ఆ మాయదారి వరద.. మా ఆశ లన్నీ ముంచేసింది. ఇళ్లను కూడా పెకలించి కూల్చేసింది. గ్రామాలకు గ్రామాలనే ముంచే సింది. గొడ్డూగోదా ఉసురు తీసింది' అంటూ వరద బాధితులు చెబుతున్న మాటలు విని సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి చలించిపో యారు. అన్నదాతల ఆక్రందనలు విని ఆవేద నకు లోనయ్యారు. 'అధైర్యపడొద్దు.. అండగా ఉంటా'నంటూ భరోసానిచ్చారు. అన్ని విధాలా ఆదుకుంటానని ధైర్యం చెప్పారు.*



*తుపాను పెద్ద దెబ్బ కొట్టింది. తీవ్ర నష్టం తప్పలేదు. రైతులను ఆదుకుంటాం. భయపడొద్దు. నష్టం తీవ్రతను అధికారులు అంచనా వేస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో పరిహారం ప్రకటిస్తాం. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ.2500లు ఇస్తున్నాం. వలంటీర్లు పంపిణీ చేస్తారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటాం. అధైర్య పడొద్దు, అని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రైతులను ఓదార్చారు. బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో తుపానుకు దెబ్బతిన్న పంట పొలాలను పరి శీలించారు.. రేణిగుంట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ లో కోట మండలం కేంద్రం విద్యానగర్ మైదానం చేరుకున్నారు అక్కడి నుంచి వాకాడు మండలానికి వచ్చారు. స్వర్ణముఖి నదికి గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ వంతెన నిర్మించా లని స్థానికులు విజ్ఞప్తి చేశారు. శాశ్వత పరిష్కారంగా ఇక్కడ వంతెన నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు చేస్తామని సీఎం జగన్హామీఇ మీఇ చ్చారు. తిరుపతి జిల్లా వాకాడు మండలంలో స్వరముఖి గండి ప్రాంతాన్ని పరిశీలించారు. తిరుపతి జిల్లాలో 13 వేల ఎకరాల్లో వరి, 700 ఎకరాల్లో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు వివ రించారు. అనంతరం హెలికాప్టర్లో బాపట్ల చేరుకున్నారు. కర్లపాలెం మండలం నందాయపాలెం గ్రామంలో జాతీయ రహదారి పక్కనే వర్షం నీటిలో మునిగిన మిరప తోటలను పరిశీలించారు, బుదం గ్రామంలో జాతీయ రహదారి పక్కన నీట మునిగిన వరి చేలను పరిశీలించారు.*





ప్రజాప్రశ్న
శనివారం 9 డిసెంబర్ 2023

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం

- వరద బాధితులకు సీఎం జగన్ కొండత ఓదార్పు
- అధైర్యపడొద్దు.. అండగా ఉంటానని భరోసా
- బాధితుల కష్టాలు విని చలించిపోయిన ముఖ్యమంత్రి
- రూ.30 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- అన్నదాతకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు
- తిరుపతి, బాపట్ల జిల్లాల్లో సీఎం సుడిగాలి పర్యటన
- దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలన రైతులు, బాధితులతో ముఖ్యమంత్రి ముఖాముఖి
- వరద బాధితులకు ఓదార్పు... కొండంత భరోసా
- నాలుగు రోజుల్లోనే ప్రతి ఒక్కరికీ పరిహారం అందిస్తాం
- బాధితుల ఇంటికే తక్షణ సాయం పంపిస్తారా సీఎం జగన్ అభయహస్తం



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వరద బాధితులను చూసి చలించిపోయారు. వారి బాధ లను స్వయంగా చూసి అడుగడుగునా బాధితులను పరామర్శిస్తూ భరోసా కల్పించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. శుక్రవారం ఆయన తిరుపతి, బాపట్ల జిల్లాల్లోని ఆయా ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫాన్ ధాటికి దెబ్బతిన్న పంట పొలాలు, వరద నీరు చుట్టుముట్టిన పలు గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుని వారికొచ్చిన కష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించే సందర్భంలో రైతుల గోడును ఓపికగా వినడంతో పాటు వారితో ఎక్కువ సమయం గడిపారు. అడుగడుగునా అన్నదాతలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆయన తక్షణ సాయం చేయాలని ఆయన ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరిన సీఎం వైఎస్ జగన్ ముందుగా తిరుపతి చేరుకున్నారు, అక్కడి నుంచి హెలికాప్టర్ ఏరియల్ వ్యూలో తుపాను నష్టంపై తిరుపతి జిల్లా కలెక్టర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షేత్ర పర్యటనకు బయలు దేరిన సీఎం జగన్ కోట మండలం విద్యానగర్కు చేరుకొని అక్కడి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. విద్యానగర్ హెలీప్యాడ్ నుంచి నేరుగా బాలిరెడ్డిపాళెం–గంగన్నపాళెం మధ్యలో స్వర్ణముఖి నదికి గండిపడిన ప్రాంతాలను సీఎం పరిశీలించారు, నష్టపోయిన పంటలను పరిశీలించారు, రైతుల ఆవేదనను స్వయంగా విని చలించిపోయారు. అక్కడి నుంచి బాలిరెడ్డిపాళెం చేరుకుని తుపాను బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు

తిరుపతి జిల్లాలోనివాకాడు మండలంలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. బాలిరెడ్డి పాలెం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా ఇటు తిరుపతి అటు నెల్లూరు జిల్లాల్లో నష్టాన్ని తిలకించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ తమ జిల్లా పరిధుల్లో సంభవించిన నష్టాలను వివరించారు.

గడిచిన వారంలో మిగ్ జామ్ తుపాను కారణంగా ఏపీలో కురిసిన భారీ వర్షాలు రైతులకు అపార నష్టాన్ని తెచ్చిపెట్టాయి. శుక్రవారం తిరుపతి జిల్లా,వాకాడు మండలం బాలి రెడ్డి పాళెం గ్రామం లో స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి హెలికాప్టర్ లో విద్యానగర్ ఎన్ బి కె ఆర్ క్రీడా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగి భారీ క్యాన్వాయి లో రోడ్డు మార్గం లో బాలి రెడ్డి పాళెం కు చేరుకొని స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించారు.అక్కడ ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కురవాల్సిన వర్షపాతంలో సగం వర్షం నాలుగైదు రోజుల్లో కురవడంతో జిల్లాలో అపార నష్టం సంభవించిందని గుర్తిం చామన్నారు. పటిష్టమైన సచివాలయ వ్యవస్థ. వలంటీర్ల వ్యవస్థలతో నీటి ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో అధికారులు కృషి చేశార న్నారు. తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు ప్రతి బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమన సహాయం కింద రూ.2.500 అందిస్తున్నామని చెప్పారు. మరో నాలుగు రోజుల్లో పరిహారం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కె.నారా యణ స్వామి, రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి ణారెడ్డి ఉన్నారు. విద్యానగర్ హెలిప్యాడు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం.గురుమూర్తి, నెల్లూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్సీలు ఎం. .మురళి, కల్యాణ చక్రవర్తి. పి.చంద్ర న శేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలం, వరప్రసాద్, సంజీవయ్య, విక్రమ్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇంచార్జి రామ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. కుమార్ రెడ్డి, ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నారు. కర్లపాలెం మండలంలో దెబ్బతిన్న మిర్చి పంటలను, వరి పొలాలను పరిశీలించారు. తక్షణమే సాయం అందిస్తామని రైతులు దిగులు పడొద్దని ఓదార్చారు.ఈ సందర్భగా రైతులతో సీఎం జగన్ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం మీది, మీ బిడ్డ ఎప్పుడూ రైతులకు అన్యాయం చేయడు. అధైర్యం వద్దు, ఇన్స్యూరెన్స్ వస్తుంది. ఇన్ పుట్ సబ్సడీ ఇస్తాం. అని సీఎం జగన్ వివ రించారు. మనం చంద్రబాబు నాయుడు లాంటి మారీచుడితో పోరాడు తున్నాం. అబద్ధాలను ప్రచారం చేస్తున్న మీడియాతో ప్రచారం చేస్తున్న శక్తులతో పోరాడుతున్నాం.

–ఆర్డివో కిరణ్ కుమార్ చేపట్టిన రిస్క్యూ ఆపరేషన్ వీడియో ను చూసిన సీఎం జగన్మోహన్ రెడ్డి

మిగ్ జామ్ తుపాను ప్రభావం తో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలకు స్వర్ణ ముఖి నది ఉప్పొంది. బాలిరెడ్డి పాళెం వద్ద స్వర్ణ ముఖి నది కట్ట తెగిపోవడం తో గ్రామం మొత్తం జలదిగ్బంధం లో చిక్కుకుంది.జలదిగ్బంధంలో రొయ్యలు గుంట వద్ద నున్న ఇద్దరూ వ్యక్తులు చిక్కుకున్నారు. విషయం తెలుసుకొన్న ఆర్డివో కిరణ్ కుమార్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు సమాచారం అందించి వారి ఆదేశాల మేరకు రిస్క్యూ ఆపరేషన్ చేపట్టి ఇద్దరూ ప్రాణాలు కాపాడారు. ఓ ప్రక్క స్వర్ణ ముఖి నది ఉధృత ప్రవాహం మరో ప్రక్క జోరు వాన ఈదురు గాలుల భీభత్సం అయినా కుడా వాటిని లెక్క చేయకుండా ఆర్డివో కిరణ్ కుమార్, వాకాడు సి ఐ హరికృష్ణ, నాయుడుపేట సి ఐ నరసింహ రావు లు ప్రాణాలకు తెగించి ఇద్దరూ వ్యక్తులను కాపాడారు.బాలి రెడ్డి పాళెం వద్ద స్వర్ణ ముఖి నది కట్ట తెగిన ప్రాంతం లో చేపట్టిన రిస్క్యూ ఆపరేషన్ వద్ద కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చి పరిశీలించారు. అక్కడే ఆర్డివో చేపట్టిన రిస్క్యూ ఆపరేషన్ వీడియో ను సియం జగన్ ల్యాప్ టాప్ లో మూడున్నర నిముషాలు వీడియో ను చూసి ఆర్డివో ను, రిస్క్యూ బృందం లో ఉన్న అధికారులు ను అభినందించారు.

–బాలి రెడ్డి పాళెం లో తుఫాన్ ఫోటో ఫోటోఎగ్జిబిషన్

మిగ్ జామ్ తుపాను భీభత్సంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చేసిన సేవలు మరియు రిస్క్యూ ఆపరేషన్ ద్వారా చేపట్టిన సాహసాలు, పునరావాస కేంద్రాలు ఇలా ఎన్నో రకాల కార్యక్రమాలు ఫోటోలతో ఫోటో ఫోటోఎగ్జిబిషన్ ను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఫోటోఎగ్జిబిషన్ ముఖ్యమంత్రి జగన్ తిలకించారు. ఆర్డివో కిరణ్ కుమార్ అన్నీ విషయాలు సియం కు క్షుణంగా వివరించి వరద నష్టాల అంచనాలు, వరదలో చిక్కుకొన్న గ్రామాల వివరాలు అన్నీ సియం కు ఆర్డివో వివరించారు. ఇక్కడ విశేషం ఏమిటంటే.. ఫోటోఎగ్జిబిషన్లో ఆర్డివో చేసిన సేవలు, సాహసాలు అన్నీ సియం చూసి శభాష్ కిరణ్ అంటూ ప్రశంసించారు.

–భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని సీఎం హామీ

భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. నాలుగైదు రోజుల్లో రాష్ట్రం కురిసిన వర్షానికి మనకు వచ్చిన కష్టం.. వచ్చిన నష్టం వర్ణణాతీతమన్నారు.తుఫాన్ లో నష్టపోయినా ప్రతీ కుటుంబం కు అండగా ఉంటాము. వారిని అన్నీ విధాలా అదు కుంటాం, అధికారులు ను, వాలెంటర్లను ప్రతీ ఇంటికి పంపి ఆర్థిక సహాయం అందిస్తాం అనీ తెలిపారు.

–60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యం, నిత్యవసరాలు, ప్రతి ఇంటికీ రూ. 2500 వాలంటీర్ల ద్వారా అందజేత :సీఎం జగన్మోహన్ రెడ్డి

వర్షాల కారణంగా లోతట్టుప్రాంతాలు మునిగిపోగా.. వారి కోసం 92 రిలీఫ్ కేంద్రాలను ఏర్పాటు చేసి.. 8,364 మందికి అక్కడికి తరలించినట్లు తెలిపారు. 60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యం, నిత్యవసరాలు, ప్రతి ఇంటికీ రూ. 2500 వాలంటీర్ల ద్వారా అందజేశామని, అందని వారికి వాలంటీర్లే వచ్చి ఇస్తారన్నారు. నాలుగు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. పంట నష్టం గురించి కూడా ఎవరూ బాధపడొద్దని ఆదుకుంటామని చెప్పారు. నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను అందిస్తామన్నారు. అలాగే స్వర్ణముఖిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామనీ సియం చెప్పారు.

–హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు సియం గ్రీన్ సిగ్నల్

హై లెవల్ బ్రిడ్జి కట్టేందుకు రూ.30 కోట్లు ఖర్చవుతుందని. తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు షాంక్షన్ చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. జిల్లాలో 110 ట్యాంకులు ఉండగా.. వాటిలో కొన్ని చోట్ల బ్రీచ్ అయ్యాడు.త్వరలోనే రోడ్లు రిపేర్ చేసే కార్యక్రమాలు, టెంపరరీ పనులన్నీమొదలుపెడతామన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా, ఏ సంక్షేమ పదకం అందకపోయినా 1902కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే.కలెక్టర్ చర్యలు తీసుకుంటారని సీఎం జగన్ తెలిపారు.

నాలుగు రోజుల్లో పరిహారం

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

మిచౌంగ్ తుపాను బాధితులందరికీ అండగా ఉంటాం.. నాలుగు రోజుల్లో ఒకవైపు పరిహారం చెల్లిస్తాం.. మరోవైపు అధికారుల నివేదిక మేరకు రూ. 32 కోట్ల తక్షణ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రతిపదికన పూర్తి చేస్తాం... దెబ్బతిన్న ప్రతి ఎకరా పంటకు పరిహారం చెల్లించే చర్యలు తీసుకుంటాం... ఎవ్వరూ అధైర్యపడవద్దు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తుపాను దెబ్బతిన్న ప్రాంతాల సందర్శనలో భాగంగా శుక్రవారం ఆయన తిరుపతి జిల్లా వాకాడు మండ లానికి వచ్చారు. మండలంలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. బాలిరెడ్డిపాలెం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా ఇటు తిరుపతి అటు నెల్లూరు జిల్లాల్లో నష్టాన్ని తిలకించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ తమ జిల్లా పరిధుల్లో సంభవించిన నష్టాలను వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కురవాల్సిన వర్షపాతంలో సగంవర్షం నాలుగైదు రోజుల్లో కురవడంతో జిల్లాలో అపార నష్టం సంభవించిందని గుర్తించామన్నారు.





ప్రజాప్రశ్న శనివారం 9 డిసెంబర్ 2023

# ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



- తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది
- ఏ రాష్ట్రంలో లేని విధంగా వలంటీర్ వ్యవస్థ మన దగ్గరే ఉంది
- ప్రతి ఇంటికి వలంటీర్ వచ్చి రూ.2,500 ఇస్తారు
- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- ప్రతి రైతుకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను అందజేస్తాం
- వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తాం
- స్వర్ణముఖిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని, ఏ నష్టం జరగదని సీఎం జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ మంచి చేసే కార్యక్రమం జరుగుతుందని, మీ ఇంటికి వలంటీర్, సచివాలయ సిబ్బంది వచ్చి మంచి చేస్తారని తెలిపారు. ఈ నాలుగైదు రోజుల్లో భారీ వర్షం కురిసిందని, మనకు వచ్చిన కష్టం.. మనకు వచ్చిన నష్టం వర్ణణాతీతమే అన్నారు. వరుసగా వర్షాలు పడటంతో రైతులు నష్టపోయారని తెలిపారు. పారదర్శకంగా ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సీఎం జగనన్న ఇవాళ తిరుపతి జిల్లాల్లో పర్యటించారు. మిఛాంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగనన్న పర్యటించారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెంలో స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం బాధితులతో సమావేశమై వారి కష్టాలు, నష్టాలను తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని సీఎం జగనన్న హామీ ఇచ్చారు.

-సీఎం జగనన్న ఏమన్నారంటే...!

ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి.దాదాపు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు.మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదాపు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది. దాదాపు 60 వేల మందికి పైచిలుకు, వారికి రేషన్ బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్ లీటరు, కేజీ ఆనియన్లు, బంగాళాదుంపలు.. ఇవన్నీ ఇవ్వడం జరిగింది.

ఏ రాష్ట్రంలో లేని వ్యవస్థ మన రాష్ట్రంలో ఒకటి ఉంది. అది వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ.

ఈ వ్యవస్థ వల్ల ఎవరికి ఎక్కడ ఏ నష్టం జరిగినా ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు.అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తూ చెబుతున్నా.ఏ ఒక్కరికీ నష్టం జరగదు. నాకు నష్టం జరిగినా ఎదుటివాడికి వచ్చింది, నాకు రాలేదని అనుకోవాల్సిన పని లేదు.ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుంది.డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.62 వేల కుటుంబాలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికీ రూ.2,500 డబ్బులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది.దాని వల్ల మీ ఇళ్లలో నీళ్లు వచ్చిన వారికి, సామాన్లకు నష్టం జరిగిన వారికి, ఇబ్బందులు పడిన పరిస్థితుల్లో ఈ డబ్బుతో కాస్తో కూస్తో ఉపశమనం కలుగుతుంది.ఈరోజు మొదలు పెడితే మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి ప్రతి ఇంట్లోనూ రూ.2,500 డబ్బులిచ్చే కార్యక్రమాలు చేసుకుంటూ పోతారు.పంట నష్టపోయిన పరిస్థితుల్లో ఏ ఒక్కరు ఉన్నా భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరం లేదు.ఈ జిల్లాల్లో స్టాండింగ్ క్రాప్ లేదు కాబట్టి కాస్తో కూస్తో ఉపశమనం.ఎవరెవరు పంట వేశారో, నష్టపోయారో 80 శాతం సబ్సిడీతో సీడ్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం.నాలుగైదు రోజుల్లో అన్నీ దగ్గరుండి కలెక్టర్లు పూర్తి చేశారు.ఈరోజు నుంచి వారం పట్టొచ్చు. ప్రతి ఒక్కరికీ జరగాల్సినమంచి జరుగుతుంది.కరెంటు చాలా ఫాస్ట్గా రీస్టోర్ చేశారు. యంత్రాంగం అంతా ఇక్కడే పని చేస్తున్నారు. రెట్టించిన వేగంతో పని చేస్తున్నారు. టీమ్స్ ను మొబిలైజ్ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కరెంటు రీస్టోర్ అయ్యింది.కొన్ని కాలనీల్లో రీస్టోర్ కాని పరిస్థితి ఉంటే అవన్నీ డీటెయిల్స్ తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కలెక్టర్లు వాలంటీర్ల ద్వారా రీస్టోర్ అయ్యిందా అనే డీటెయిల్స్ తీసుకొని ప్రతి ఒక్కరికీ ఆ సమస్య లేకుండా చేస్తారు.అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని మరోసారి మీకు తెలియజేస్తున్నా.ఇక్కడికి రాకముందు స్వర్ణముఖిలో జరిగిన బ్రీచ్ కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో చూశాను.దానికి పర్మినెంట్ సొల్యూషన్ వెతకాలని చెప్పాను.హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని చెప్పారు. దాని కోసం రూ.30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు.హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా.జిల్లాలో 110 ట్యాంకులు ఉంటే కొన్ని చోట్ల బ్రీచ్ అయ్యాయి.రోడ్లు రిపేర్ చేసే కార్యక్రమాలు, టెంపరరీ పనులన్నీ మొదలు పెట్టి పునరుద్ధరణకు శ్రీకారం చుడతాం.రోడ్లు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ రోడ్లు, చిన్న చిన్న ట్యాంకుల రిపేరీ కోసం రూ.32 కోట్ల ప్రపోజల్స్ వచ్చాయి.యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టించే కార్యక్రమాలు జరుగుతాయి.ఈ ప్రభుత్వం మీది అన్నది గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచే జరుగుతుంది తప్ప.. చెడు అనేది ఎప్పుడూ జరగదు.ఏ చిన్న సమస్య అయినా, వాళ్లకు రావాల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉందంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి.. నా ఆఫీస్కే ఫోన్ వస్తుంది. అందరికీ అందించే కార్యక్రమం కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటారు. ఆయన ఆధ్వర్యంలో జరుగుతుంది.

నాలుగైదు రోజుల్లో అన్నీ పూర్తి చేసి కలెక్టర్ దగ్గర నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటా.మీ అందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మిగిలిన ప్రాంతాలకు వెళ్లే కార్యక్రమం చేస్తాను.



## నక్కలవారి కండ్రిగను సందర్శించిన సీపీఐ జాతీయ కార్యదర్శి

**చిల్లకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద నున్న నక్కలవారి కండ్రిగను సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ సందర్శించారు. మిచౌంగ్ తుఫాన్ భీభత్సంతో ఆ ప్రాంతం నీట మునిగింది. అక్కడున్న నివాసితులు తమ వస్తువులన్నీ నీళ్లలో కొట్టుకుపోయి తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్టల్లేకుండా అల్లాడుతుండడం చూసి ఆయన పాలకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో చర్చించి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట సీపీఐ తిరుపతి, నెల్లూరు జిల్లాల కార్యదర్శులు మురళి, దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, జరమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ షానవాజ్, తిరుపతి జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, గీతా భాస్కర్, మురళి, అన్వేష్, సుబ్రమణ్యం, పాల్గొన్నారు.



# జగన్ పర్యటన కంటితుడుపు మాత్రమే

- గాలియాత్ర కాదు పాదయాత్ర చేయాలి
- అహం ఉంటే అధః పాతాళానికే
- మిచౌంగ్ తో జిల్లాలో 60వేల వరి పైరు ధ్వంసం
- నిమ్మ, మామిడి, జామ, అరటి తోటల రైతులకు తీరని నష్టం
- ఎకరాకు రూ. 30వేలు అందించాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ వెల్లడి



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో జగన్ పర్యటన కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, కాళహస్తి, చిల్లకూరు మండలాలలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం సాయంత్రం గూడూరు పట్టణంలోని ఆషిక్ గ్రాండ్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం రాకముందు పాదయాత్ర చేయడం కాదని, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవాలనుకుంటే మిచౌంగ్ సృష్టించిన భీభత్సాన్ని పాదయాత్ర చేసి తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. తిరుపతి జిల్లాలో సుమారు 60వేల ఎకరాలలో వరిపైరు కుళ్లిపోయిందన్నారు. జామ, జామాయిల్, సవక, నిమ్మ, మామిడి, బొప్పాయి, అరటితోటలు ధ్వంసమయ్యాయన్నారు. రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు రోజులుగా వరదనీళ్లలోనే ఉంటూ సర్వం కోల్పోయిన పేదలకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాలలో నేటికీ తుఫాన్ బాధితులకు బియ్యం కూడా పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో, శివారు, మునక ప్రాంతాలలో ఉన్న ప్రజలకు నిత్యావసర వస్తువులు, దుస్తులు యుద్ధ ప్రాతిపదికన అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంలో జగన్ పర్యటన కనీసం ఆ గ్రామ ప్రజల గోడు వినేందుకు కూడా అవకాశం లేకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్ గాలియాత్రలు (ఏరియల్ సర్వే) ఆపి పాదయాత్రలు చేయాలని హితవు పలికారు. నిరంకుశత్వం, అహం ఉంటే అథఃపాతాళానికి దిగజారడం ఖాయమన్నారు. కేసీఆర్ కు పట్టిన గతే జగన్ కూ పడుతుందన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, తిరుపతి, నెల్లూరు జిల్లాల కార్యదర్శులు మురళి, దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, జరమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ షానవాజ్, తిరుపతి జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, గీతా భాస్కర్, మురళి, అన్వేష్, సుబ్రమణ్యం, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, ఎన్ఆర్ఐ కార్యదర్శి షేక్. ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 9 డిసెంబర్ 2023

# గిరిజన సంఘం నేత కేసీ పెంచలయ్యపై మంత్రి కక్షసాధింపులు సరికాదు : మాజీ మంత్రి సోమిరెడ్డి



**▸▸ ఐటీడీఏ పీఓ గిరిజనులకు న్యాయం చేయాల్సిందిపోయి, అన్యాయం చేస్తున్నారు.**

**▸▸ ఇదేంటని ఆమెను అడిగితే కాల్ రికార్డు చేసి మంత్రికి పంపి సోషల్ మీడియాలో వైరల్ చేసుకుంటున్నారు**

**▸▸ ప్రభుత్వ అధికారిగా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆమెపై ఉంది**

**▸▸ ఈ రోజైనా, ఏ రోజైనా నా పోరాటం ప్రజల కోసమే**

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గిరిజనుడికి న్యాయం చేయమని కోరిన గిరిజన సంఘం నేత కేసీ పెంచలయ్యపై మంత్రి కాకాణి కక్షసాధింపు లకు దారుణమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.కాకాణి అక్రమాలు, కక్షసాధింపుల్లో భాగస్వాములైన వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారో మరిచిపోవద్దు అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.గిరిజనుడికి అన్యాయం చేసిన ఐటీడీఏ పీఓకి ఫోన్ చేస్తే ఆమె ఆ కాల్ రికార్డు చేసి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ద్వారా వైరల్ చేశారు.మనుబోలు మండలం వీరంపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటరుగా పనిచేసే గిరిజన యవకుడు భానుచంద్రను అకారణంగా ఉద్యోగంలో నుంచి తొలగించారు .ఆ పోస్టును కాకాణి అనుచరుడు రూ.5 లక్షలకు మరొకరికి అమ్మేసుకున్నాడు .తల్లి, భార్యాబిడ్డలతో కలిసి భానుచంద్ర రోజుల తరబడి సబ్ స్టేషన్ ఎదుటే నిరాహార దీక్ష చేశారు .ఆయనకు గిరిజన సంఘం నాయకుడు కేసీ పెంచలయ్య సంఘీభావం తెలిపారు .భానుచంద్రకు ఉద్యోగం తిరిగి ఇవ్వాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం వద్ద కేసీ పెంచలయ్య నేతృత్వంలో గిరిజన సంఘాలతో పాటు జనసేన నేతలు నిరసన తెలిపారు .ఆ రోజు 13 మంది గిరిజన సంఘం నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు .అంతటితో ఊరుకోక ఐటీడీఏ లోను ద్వారా పెంచలయ్య పొందిన కారును ఎలాంటి నోటీసు లేకుండా అర్ధరాత్రి క్రేన్ తో తీసుకెళ్లిపోయారు .జిల్లాలో 40 మంది లబ్ధిదారులు కార్లు తీసుకునివుండగా ఒక్క పెంచలయ్య కారునే సీజ్ చేసి కక్షసాధింపులకు దిగారు .పెంచలయ్య కారును సీజ్ చేయడం సరికాదని నేను ఐటీడీఏ పీఓకు ఫోన్ చేసి తెలిపాను కోవిడ్ కారణంగా రెండేళ్లలో లోన్లు చెల్లించలేక ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులందరూ డిఫాల్టర్లు అయ్యారని, ఒక్క పెంచలయ్యపైనే చర్యలు సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశాను .ఆమె చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో, నేను పద్ధతి కాదని, ఐటీడీఏ ప్రైవేటు ఏజెన్సీ కాదని, గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసినదని వివరించాను.అన్యాయానికి గురైన ఒక గిరిజనుడికి అండగా నిలిచిన మరో గిరిజన నాయకుడిపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు ఏకంగా ఆయన కారును ఎత్తుకెళ్లిపోవడం సరికాదని వారించాను ఆ కాల్ రికార్డును మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేసుకుంటున్నారు .పాపం ఆయన ఒక చిన్న బిట్ కట్ చేసి పోస్ట్ చేశారు. నేను ఐటీడీఏ పీఓతోరెండుసార్లుమాట్లాడాను.మొత్తంబ యటపెట్టమనండిని బంధనల ప్రకారం కాల్ ను రికార్డు చేయడం నేరమని కోర్టు తీర్పులు చెబుతున్నాయి..ఈ విషయాన్ని అంత తేలిగ్గా వదిలిపెట్టనుఈ రోజైనా, ఏ రోజైనా నా పోరాటం జనం కోసమే. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాదిరిగా డబ్బు కోసం నేను బతకను వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డంగా దోచేస్తూ, తిరిగి నాపైనే ఆరోపణలు చేయడం కాకాణికే చెల్లిందితుఫాన్ ప్రభావంతో వేల కోట్లు నష్టపోయిన రైతులను ఆదుకోవడం వదిలేసి నేను ఓ గిరిజనుడికి న్యాయం కోసం చేసిన ఫోన్ కాల్ ను వైరల్ చేసుకుంటున్నాడు ఒక గిరిజనుడని ఉద్యోగం నుంచి తొలగించాడు. అది అన్యాయమని చెప్పినందుకు 13 మందిపై కేసులు బనాయించాడు. అంతటితో ఆగక గిరిజన సంఘం నాయకుడి కారును అర్ధంాత్రి సీజ్ చేయించాడు. ఇప్పుడు పెంచలయ్యతో పాటు మరో ఐదుగురిని పోలీసు స్టేషన్ లో నిర్బంధించాడు దళితులను, గిరిజనులను వేధించడం కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొత్తేమి కాదు గతంలోనూ వావిలేటిపాడులో దళితుల భూములను ఆక్రమించిన చరిత్ర గోవర్ధన్ రెడ్డిది కందమూరుకు చెందిన దళితుడిని పొదలకూరు స్టేషన్ లో చంపిన ఎస్సైని కాపాడుకుంటూ వస్తున్న పెద్దమనిషి కాకాణికాకాణి అక్రమాలకు, కక్షసాధింపులకు సహకరించి ఇప్పటికే తహసీల్దార్ స్వాతి ముత్యం బుక్కయిపోయారు. ఫారెస్ట్ అధికారి మంగమ్మ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. మంత్రి ఓఎస్డీ సరళ కూడా కోర్టు ధిక్కరణ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. సర్వేపల్లి రిజర్వాయరులో జరిగిన గ్రావెల్ దోపిడీలో ఇరిగేషన్ అధికారులు పబ్లిక్ గా దొరికిపోయారు. గోవర్ధన్ రెడ్డి పాపం పండే రోజు దగ్గరలోనే ఉంది. ఆయన చేసిన తప్పులకు జైలుకు వెళ్లడం ఖాయం అని ఆయన తెలిపారు.

# విపత్కర పరిస్థితిలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే ఎమ్మెల్యే సంజీవయ్య



## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైసీపీ నేతలు..!!

## 25 కేజీల బియ్యం..!! కందిపప్పు,ఎర్రగడ్డలు ఉల్లగడ్డలు,వంట నూనె కేజీ చొప్పున పంపిణీ..!!

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నాయుడుపేట మండలంలోని సీతారామపురం, కుంటికాలనీలోని 52 గిరిజన కుటుంబాలకు మండల కన్వీనర్ తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా కార్యదర్శి మరియు జె.సి.ఎస్ కన్వీనర్ ఓట్టూరు కిషోర్ యాదవ్,ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,సర్పంచ్ సిద్ధారెడ్డి రాజేశ్వరమ్మ సచివాలయ కన్వీనర్ అత్తికాయల శ్రీనివాసులు,వైసీపీ సీనియర్ నాయకులు నాగి రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి ప్రతాప రెడ్డి,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ నేనున్నా నంటూ ధైర్యం కల్పిస్తూ..భరోసా ఇస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే సంజీవయ్య అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ తుఫాను కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని తెలుసుకొని అప్పటికప్పుడూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కార దిశగా నిరంతరం శ్రమిస్తున్న గొప్ప మానవతావాది అన్నారు.గతంలో కరోనా సమయంలో ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.మాటల మనిషి కాదు చేతలు మనిషి అని ఎమ్మెల్యే సంజీవయ్య మరోసారి నిరూపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకట్రావు వీఆర్వో హరిబాబు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అయ్యప్ప స్వామి అఖండ కర్పూర జ్యోతి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలో ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి అఖండ కర్పూర జ్యోతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి. 250 కిలోల కర్పూర జ్యోతిని వెలిగించి,స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు.నాయుడుపేట పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు,అయ్యప్ప భక్తులు,మాల ధారణ ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని,అఖండ కర్పూర జ్యోతిని దర్శించి,స్వామి వారికి పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూగతంలో చిన్న కార్యక్రమంగా మొదలయిన కర్పూర జ్యోతి కార్యక్రమం నేడు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని,అయ్యప్ప స్వామిని దర్శించుకునేలా అత్యంత వైభవంగా స్వామివారి అఖండ కర్పూర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డిసత్యనారాయణ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, న్యాయవాది చదలవాడ కుమార్,సివి రామన్ డిగ్రీ కళాశాల కరస్పాండిడెంట్ గాదిరెడ్డి గోపి,కౌన్సిలర్లుపాపా రెడ్డి చంద్రారెడ్డి,దారా రవి,పాలేటి నాగార్జున, పలువురు వైసిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట వరద నష్టాన్ని సీఎం జగన్కు వివరించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**తిరుపతి బ్యూరో(ప్రశ్న న్యూస్) :** మిచాంగ్ తుఫాను ప్రభావంతో సూళ్లూరుపేట నియోజకవర్గంలోజరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వివరించారు. శుక్రవారం వాకాడ మండలం బాల్రెడ్డి పాలెం గ్రామంలో వరద బాధితులను వరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే కిలివేరి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సూళ్లూరుపేట నియోజకవర్గంలో వరద కారణంగా జరిగిన నష్టాలను సీఎంకు వివరించారు. తుఫాను కారణంగా ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, అధికంగా ఆస్తి నష్టం జరిగిందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి సమక్షంలో సీఎం జగన్ కు ఎమ్మెల్యే సంజీవయ్య వివరించారు. దీనితో సీఎం వరద బాధితులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజాప్రశ్న శనివారం 9 డిసెంబర్ 2023





## ఓటర్ వెరిఫికేషన్ సమయంలో అప్రమత్తంగా ఉండండి...

- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్
- రేపటి లోగా నూతన ఓట్లను చేర్చండి....!
- 42, 43 డివిజన్ల రివ్యూ సమావేశం లో అబ్దుల్ అజీజ్

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గం చిన్న బజార్ లోని టీడీపీ కార్యాలయంలో 42, 43 డివిజన్ ల నాయకులు, బూత్ కన్వీనర్ లు, బీ ఎల్ ఏ లతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పై రివ్యూ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రేపు ఓటర్ నమోదు కు ఆఖరి రోజు కావడంతో ఓటర్ నమోదు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఓటర్ జాబితాలో ఓట్లు లేని వారిని, 18 ఏళ్లు నిండిన వారిని నూతన ఓటర్లు గా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్ సమయంలో అప్రమత్తంగా ఉండి పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జాఫర్ షరీఫ్, మైనుద్దిన్, హయత్ బాబా, కాలేశా, సాబీర్ ఖాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్



- తుపాను బాధితులు అందరికీ సహాయం అందిస్తామని హామీ
- సీఎం వైఎస్ జగన్ ను కలిసి సమస్యలు వివరించిన ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య

**తిరుపతి బ్యూరో(ప్రశ్న న్యూస్) :** తుపాన్తో పంటలు నష్ట పోయిన అన్నదాతలందరినీ ప్రభుత్వం ఆదుకుం టుందని, ఈ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. సూళ్లూరుపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య పోషక కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చారని సూళ్లూరుపేట శాసనసభ్యులు కలివేటి సంజీవయ్య తెలియజేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విద్యానగర్ ఎన్టీజేఆర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గంలో చోటుచేసుకున్న నష్టాలను సీఎంకు వివరించారు. లోతట్టు ప్రాంతాలలో వరద ముంపునకు గురైన వారిని మాత్రమే పునరావసా కేంద్రాలకు తరలించామని, మోకాటి లోతు నీళ్లల్లో ఉండి తీవ్ర ఇబ్బందులకు గురైన బాధితులు చాలా మంది ఉన్నారని వారికి కూడా పునరావాస కేంద్రంలోని బాధితులతో సమానంగా సహాయక చర్యలను ప్రభుత్వం ద్వారా అందించాలని కోరారు. అందుకు సీఎంస్పందిస్తూ పరద బాధితులందరిని ప్రభుత్వం అదుకుంటుందని తెలిపారు. డయాలసిస్ చేయించుకునేందుకు నెల్లూరు, తిరుపతి నగరాలకు నియోజకవర్గంలోని డయాలసిస్ వ్యాధి గ్రస్తులు వెళుతూ ఎన్నో వ్యయప్రయాసలకు గురవుతున్నారని వారందరికి సూళ్లూరుపేట సీహెచ్సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి తోడ్పాటు అందించాలని సీఎం జగను విన్నవించడంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వివరించారు. తుఫాను బాధితులను పరామర్శించి, వారివివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి రష్టాలు తెలుసుకుని తక్షణ సహాయక చర్యలు అందిస్తూ బాధితుల్లో మనో ధైర్యం నింపడమే కాక యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంచి మనస్సుతో ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుని బాధితులకు తోడుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ఈ ప్రభుత్వం మీదే..

ఇక్కడికి రాకముందు స్వర్ణముఖి నదిలో కోత కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో స్వయంగా చూశా. దానికి శాశ్వత పరి ష్కారం వెతకాలని చెప్పా. హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని, అందుకోసం రూ.30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఈ సమస్యను తీరుస్తూ హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా. జిల్లాలో 110 చెరువులు ఉండగా కొన్ని చోట్ల కోతకు గురయ్యాయి. రోడ్లు మరమ్మతులు, పునరుద్ధరణ పను లకు శ్రీకారం చుడతాం. రోడ్లు, ఆర్డబ్ల్యూ ఎస్, ఆర్అండ్ రోడ్ల మరమ్మతుల కోసం రూ.32 కోట్ల ప్రతిపాదనలు అందాయి. యుద్ధ ప్రాతిపదికన దీన్ని చేపట్టే కార్యక్ర మాలు జరుగుతాయి. ఈ ప్రభుత్వం మీది అనే విషయాన్ని గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ మంచే జరుగు తుంది. అంతేకానీ చెడు అనేది ఎప్పుడూ జరగదు. ఏ చిన్న సమస్యైనా, వాళ్లకు రావా ల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉంటే వెంటనే 'జగనన్నకు చెబుదాం' 1902 నంబర్కు ఫోన్ కొట్టండి. నా ఆఫీస్కే ఫోన్ వస్తుంది. తుపాన్ బాధిత ప్రాంతాల్లో అందరికీ అన్నీ అందించే బాధ్యతను కలెక్టర్ తీసుకుంటారు. నాలుగైదు రోజుల్లో వారి దగ్గర నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం అని ఆయన అన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన అధికారులుమంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** సీఎం పర్యటనలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ,ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా, కాకాణి గోవర్ధన్రెడ్డి, తానేటి వనిత, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మేకపాటి విక్రమ్రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఎమ్మెల్సీలు చం ద్రశేఖరరెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ ముర ళీధర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్రెడ్డి, నెల్లూరు జెడ్పీ చైర్పర్సన్ ఆనం అరు ణమ్మ, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర కార్పొరేషన్ చైర్పర్సన్ దేవసేనమ్మ, దామోదర్రెడ్డి, ఆయనకు ఘన స్వాగతం పలికిపాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటు

- భర్తీపూడిలో ఎన్టీఆర్ విగ్రహంను ధ్వంసం చేయడం సిగ్గుచేటు
- బాపట్ల మండలం, భర్తీపూడిలో
- నందమూరి తారకరామారావు విగ్రహాన్ని
- కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- మహనీయుల పట్ల ఇలా వ్యవహరించడం సిగ్గుచేటు.
- తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ స్థానాన్ని విగ్రహాల కూల్చివేతతో చేరిపెయలేరు
- తెలుగుజాతి గర్వించే నాయకుని విగ్రహం ధ్వంసం చేయడం మూర?త్వానికి నిదర్శనం
- పేదల పెన్నిధి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,
- సినిమా చరిత్రలో, రాజకీయ చరిత్రలో ఆయనకంటూ ఒక స్థానాన్ని నిర్మించుకున్న ఎన్టీఆర్
- ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భర్తీపూడిలో ఎన్టీఆర్ విగ్రహంను ధ్వంసం చేయడం సిగ్గుచేటు అని మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలం, భర్తీపూడిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న మన్నరు. మహనీయులపట్ల ఇలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారనీ ఇటువంటి రాక్షస పాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్నికలలో ప్రజలు సరైన తీర్పును ఇస్తారని ఆయన వివరించారు. తెలుగు ప్ర జల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ స్థానాన్ని విగ్రహాల కూల్చివేతతో చేరిపెయలేరన్నరు.తెలుగుజాతి గర్వించే నాయకుని విగ్రహం ధ్వంసం చేయడం మూర?త్వానికి నిదర్శనం అన్నారు. పేదల పెన్నిధి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, సినిమా చరిత్రలో, రాజకీయ చరిత్రలో ఆయనకంటూ ఒక స్థానాన్ని నిర్మించుకున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అని అన్నారు.ఇంతటి ఘాతకానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు